## ఎవరెన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌దే విజయం



ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఇబ్రహీంపట్నం : ఎవరెన్ని కుట్రలు చేసినా రాష్ట్రంతో పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనూ బీఆర్ఎస్‌పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం యాచారం మండలం మాల్ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు యాచారం జడ్పీటీసీ జంగమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీని మరోసారి గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని మరోసారి బలపర్చడం కోసం రాష్ట్ర ప్రజలు వేచిచూస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో యాచారం జడ్పీటీసీ జంగమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టపడేవారికి మంచి గుర్తింపు

పూడూరు : సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పూడూరు మండల పెద్ద ఉమ్మెంతాల్, మేడిపల్లి కలాన్, కొత్తపల్లి గ్రామాల నుంచి సుమారు 100 మంది కాంగ్రెస్ శ్రేణులు శ్రీనివాస్‌గుప్తా, గోవర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, బి.రవి, రఘు, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇతర పార్టీల నుండి కేసీఆర్‌పై, తనపై అభిమానంతో పార్టీలో చేరి కష్టపడేవారికి మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ సీఎం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకే ఓటేయమని కోరాలన్నారు. వచ్చే రోజుల్లో బీఆర్ఎస్ అద్భుత పథకాలను అందుకొని అభ్యున్నతిని సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, పార్టీలో చేరినవారు బి.రాములు, శ్రీకాంత్, డి.నర్సింహులు, కె.వెంకటయ్య, రవి, ఎ.కిష్టయ్య, పరశురాం, మల్లేశం, బి.సాయిలు, అంజయ్య ఉన్నారు.



పూడూరు మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్ శ్రేణులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

# కాంగ్రెస్‌తో చీకటి.. బీఆర్ఎస్‌తో వెలుగు..

**కాంగ్రెస్‌ను గెలిపించినందుకు కర్ణాటక ప్రజల పశ్చాత్తాపం**

**ఎమ్మెల్యేలు కిషన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, యాదయ్య**

- హస్తంతో ఒరిగేదేమీ లేదు
- అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ బీఆర్ఎస్
- సబ్బండ వర్ణాలకు బాసటగా సర్కార్
- పథకాలతో లబ్ధి పొందుతున్న అర్హులు
- పలు పార్టీల నాయకులు, కార్యకర్తల చేరికలతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం

## అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై..

కొడంగల్ : బీఆర్ఎస్‌లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాక ముందు నుంచి సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం ఏర్పడుతున్నదని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలో కోస్గి మండలంలోని కడంపల్లి, కొత్తపల్లి, మద్దూర్ మండలంలోని మేడికుంట తండా, గుండుమాల్ మండలంలోని బలబద్రాయపల్లి, మద్దూర్ మండలంలోని బురాన్‌పూర్ గ్రామాలకు చెందిన 220 మంది కాంగ్రెస్ కార్యకర్తలు హస్తం వీడి ఎమ్మెల్యే, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ నారాయణపేట జిల్లా చైర్మన్ శ్యాసం రామకృష్ణ సమక్షంలో గులాబీ గూటికి చేరారు.


**కాంగ్రెస్‌ను ఆదరిస్తే పాత రోజులు లెక్కించుకోవాల్సి వస్తుంది**

ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందన్నారు. హస్తంతో ఒరిగేదేమీ లేదని కాంగ్రెస్ కార్యకర్తలకు అర్థమై బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. త్వరలో కాంగ్రెస్ కనుమరుగు కాక తప్పదన్నారు. కొడంగల్‌కు పక్కనే ఉన్న కర్ణాటలో కాంగ్రెస్ పాలన ఎంత దిగజారిపోయిందో తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీని ఎన్నుకున్నందుకు కర్ణాటక ప్రజలు ఇప్పుడు పశ్చాతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అటువంటి తప్పు తెలంగాణ ప్రజలు చేయవద్దని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులే రేవంత్‌రెడ్డి వైఖరిని ఛీకొడుతున్నారని, కొడంగల్ ప్రజలకు ఆయన ఏం ఒరగబెట్టారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే చీకటి తప్పదని, రైతులు, ప్రజలు పాత రోజులను లెక్కించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

**కాంగ్రెస్‌ను నమ్మవద్దు.. అభివృద్ధిని అడ్డుకోవద్దు..**

కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే అభివృద్ధి, ప్రజా సంక్షేమం కుంటుపడుతుందని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ వాళ్లకు ప్రజలు గుర్తుకు వస్తారని, కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వస్తే ఏం అభివృద్ధి చేశారు, గతంలో ఈ పథకాలు ఎందుకు అమలు చేయలేదని ప్రతి ఒక్క ఓటరు ప్రశ్నించాలన్నారు. ప్రజలు పూర్తి సమన్వయంగా ఉండాలని స్వంత ఆలోచనలో ఏ పార్టీ, ఏ నాయకుడితో మేలు జరుగుతుందో గ్రహించి ఓటు వెయ్యాలన్నారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టో సామాన్య, బీద ప్రజల సంక్షేమానికి ఎంతో బాసటగా ఉందన్నారు. బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి, వచ్చే రోజుల్లో బీఆర్ఎస్ అద్భుత పథకాలను అందుకొని అభ్యున్నతిని సాధించాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో కడంపల్లి గ్రామానికి చెందిన ఎం ప్రకాశ్, ఎల్లప్ప, బుగ్గప్ప, బాలకృష్ణ, నవీన్, నాగప్ప, శ్రీనివాస్, బాబు, మౌలాలి, అంజి, చంద్రయ్య, కృష్ణ, భగత్, బుగ్గప్ప, రాంచందర్, బాలచందర్, మెడికుంట తండాకు చెందిన విద్యానాయక్, సురేశ్‌నాయక్, సంతోష్, శంకర్, చందర్, రవి, శ్రీను, జైపాల్, లక్ష్మణ్, అనిల్, గణేష్ కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్, రవి, మదరప్ప, లక్ష్మప్ప, ఆదిలప్ప, భద్రప్ప, నాగేందర్‌గౌడ్, వెంకట్‌రాములు, వెంకటప్ప, ముద్దప్ప, ఈశ్వరయ్య బురాన్‌పూర్ గ్రామానికి చెందిన బుడిగ జంగం గోవింద్, బుడుగ జంగం పోషప్ప, కుమ్మరి సురేశ్, కుమ్మరి బాలప్ప తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

## అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం



ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల రూరల్, నవంబర్ 4 : మండల పరిధిలోని అల్లవాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, 1వ వార్డు సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, దళిత నాయకుడు దర్శన్ తదితరులు ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రతిపక్ష పార్టీల నుంచి భారీగా నాయకులు బీఆర్ఎస్‌లో చేరేందుకు క్యూ కడుతున్నారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని, పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నరేందర్, రైతు బంధు సమితి కౌకుంట్ల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, మైనార్టీ జిల్లా నాయకుడు అలీ, సర్పంచ్‌లు జహంగీర్, వెంకటేశం గుప్తా, బీఆర్ఎస్ నాయకుడు రాజు, కార్యకర్తలున్నారు.

## స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లోకి చేరికలు

తాండూరు/తాండూరు రూరల్ : తాండూరులో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి, ప్రజలకు కల్పించిన సంక్షేమ పథకాలతో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. శనివారం తాండూరు నియోజకవర్గంలోని తాండూరు మండలం ఖాంజాపూర్ నుంచి సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ రమేశ్, మాజీ సర్పంచ్ నర్సింహులుతో పాటు వందమందికి పైగా బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి భార్య ఆర్తిరెడ్డి సమక్షంలో జినుగుర్తికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రిటైర్డ్ ఇంజినీర్ అనంతయ్య ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాండూరు పట్టణం సాయిపూర్‌కు చెందిన రఘునందన్ మిత్రులతో కలిసి మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని గెలిపించుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తాండూరు అభివృద్ధి చేస్తామన్నారు. అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు సరైన పదవులు ఇస్తామన్నారు.



ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఖాంజాపూర్ గ్రామస్తులు